# సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి



తానూర్ : కోలూర్‌లో మాట్లాడుతున్న సచిన్‌బావు సాటే

- ముథోల్ బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్‌రెడ్డి
- బాసరలో విస్తృత ప్రచారం
- ఘనంగా స్వాగతం పలికిన ప్రజలు

బాసర, నవంబర్ 25 : తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ పాలనలోనే అభివృద్ధి చెందిందని బీఆర్ఎస్ ముథోల్ ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం బాసర, బిద్రెల్లి, ఓని, కౌట, సాలాపూర్,సావర్గం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. అడుగడుగునా ప్రజలు విఠల్‌రెడ్డికి బ్రహ్మరథం పట్టారు. బాసరలోని మైలాపూర్, బొర్రగణేశ్ కాలనీల్లో ప్రచారం నిర్వహించిన అనంతరం బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో విఠల్‌రెడ్డి మాట్లాడారు. అభివృద్ధిని కోరుకునే వారు కారు గుర్తుకు ఓటు వేసి మరో సారి తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడే లా కృషి చేయాలన్నారు. హిందుత్వం అనేది ఎవ్వరి సొత్తుకాదని బీఆర్ఎస్ నాయకురాలు రమాదేవి పేర్కొన్నారు. విఠల్‌రెడ్డిని మరోసారి ఎమ్మె ల్యేగా గెలిపించాలని కోరారు. అన్న బావు సాటే మనుమడు సచిన్‌బాబు సాటి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, బాసర సర్పంచ్ లక్ష్మణ్ రావు, యువ నాయకుడు కార్తీక్‌రావు, నరేశ్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్‌గౌడ్, డైరెక్టర్ రమేశ్ రావు, జ్ఞానీ పటేల్, బీఆర్ఎస్ మండల అధ్య క్షుడు శ్యామ్, సర్పంచ్‌లు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

**విఠల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి**

తానూర్, నవంబర్ 25 : ముథోల్ బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నబావు సాటే మనుమడు సచిన్ బావు సాటే పేర్కొన్నారు. కోలేర్, మొగిలి, జౌలా(బీ) గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కానుగంటి పోతరెడ్డి, మాజీ ఎంపీపీ బాషెట్టి రాజన్న, మాజీ జట్పీటీసీ ఉత్తం బాలేరావ్, బీఆర్ఎస నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, పుండ్లిక్, ఎంపీటీసీ లక్ష్మణ్, జ్ఞానేశ్వర్, ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**గడపగడపకూ బీఆర్ఎస్ ప్రచారం**

కుంటాల, నవంబర్ 25 : మండల కేంద్రం తో పాటు ఆయా గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ నాయకులు గడపగడపకూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటర్లకు నమునా ఈవీఎం చూపిస్తూ ఓటును అభ్యర్థించారు. పదేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను చూసి మరో సారి ఎమ్మెల్యేగా విఠల్ రెడ్డిని గెలిపిం చాలని కోరారు. మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ మైనార్టీ నాయకుడు ఫహీం ఖాన్ ఎమ్మె ల్యే విఠల్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ మండల కన్వీనర్ పడకంటి దత్తు, మాజీ ఎంపీటీసీ పోశెట్టి, పవర్ రాజు ఉన్నారు.

**భైంసాలో..**

భైంసా, నవంబర్ 25 : భైంసాలోని పలు వార్డులలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటేసి విఠల్ రెడ్డిని భారీ అత్యధిక మెజార్టీ అందించాలని కోరారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జేకే పటేల్, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి తోట రాము, ప్రసన్న జిత్ ఆగ్రే, యశ్వంత్ బన్సోడే, సూరి, నరేందర్ ఉన్నారు. భైంసా మార్కెట్ ఏరియాలో మైనార్టీ బీఆర్ఎస్ నాయకులు శప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ఐకాన్ యూత్ సభ్యులు అబ్దుల్ వాసే, జావీద్, రహమాన్, సాయినాథ్, అబ్దుల్ బరీ, అజార్, షేక్ అప్సర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అబ్దుల్ అహద్ తదితరులు ఉన్నారు.

**ముథోల్‌లో..**

ముథోల్, నవంబర్ 25 : మండల కేంద్రంలోని 1, 2, 3, 4 వార్డుల్లో కార్యకర్తలతో కలిసి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అఫ్రోజ్‌ఖాన్ ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు ఎజాజొద్దీన్, పోతన్న యాదవ్, సాయినాథ్, రువ్వి బాబు, ఇమ్రాన్ ఉన్నారు.

**కుభీర్‌లో..**

కుభీర్, నవంబర్ 25 : బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సంజయ్ చౌహాన్, బీఆర్ఎస్ నాయకులు గిరిజన తండాలు, గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. కుబీర్‌తో పాటు, పల్సి, చొండి, గోడ్సర, సాంగ్వి, మాలేగాంలో సర్పంచ్ మహిపాల్‌రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు సాయి ప్రసాద్‌రెడ్డి, సిర్పెల్లి తండాలో శ్యాంరావు ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. గంగారావు, రాములు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



బాసర : ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ప్రచారానికి తరలివచ్చిన కార్యకర్తలు, ప్రజలు



భైంసా : ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# ఆశీర్వదించండి.. రూపురేఖలు మారుస్తా..

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్
- బ్రహ్మరథం పట్టిన ప్రజలు
- దస్తురాబాద్‌లో ప్రచారం

దస్తురాబాద్, నవంబర్ 25 : ఎన్నికల్లో తనను ఆశ్వీరదించండి.. నియోజకవర్గ రూపురేఖలు మారుస్తా.. అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ పేర్కొన్నారు. మండల కేంద్రంతో పాటు, ఎర్రగుంట, మల్లాపూర్ గొండు గూడెం గ్రామాల్లో శనివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు, నాయకులు,కార్యకర్తలు ఆయనకు పూలమాలలు వేసి మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఒక ఆశ ఆశయంతో ఖానాపూర్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడానికి వచ్చానని పేర్కొన్నారు. మూడో సారి బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం అని, మళ్లీ సీఎం కేసీఆరే మన ముఖ్యమంత్రి అవుతారని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. .

**ఖానాపూర్‌లో..**

ఖానాపూర్, నవంబర్ 25 : ఖానాపూర్‌లోని పాత బస్టాండ్, కూరగాయల మార్కెట్‌లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ద్యావతి రాజేశ్వర్, బక్కశెట్టి కిశోర్, గుగ్గిళ్ల రాజేందర్, దాసరి రాజన్న, సత్యనారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఖానాపూర్ టౌన్, నవంబర్ 25 : ఖానాపూర్‌లోని ఐదో వార్డులో కౌన్సిలర్ పరిలత ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలంగాణ చౌరస్తాలో బీఆర్ఎస్ శ్రేణులు బతుకమ్మ ఆడుతూ ప్రయాణికులకు అవగాహన కల్పించారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పరిమి సురేశ్, నాయకులు నేత శ్యాం పాల్గొన్నారు.

**ఖానాపూర్ మండలంలో..**

ఖానాపూర్ రూరల్, నవంబర్ 25 : మండలంలోని పలు గ్రామాలతో పాటు కొత్తపేట్‌లో బీఆర్ఎస్ శ్రేణులు విస్తృతంగా ప్రచారం చేపట్టారు. గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను అభ్య ర్థించారు. సర్పంచ్ కాశవేణి రాజన్న, శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

**పెంబిలో..**

పెంబి, నవంబర్ 25 : మండలంలోని హరిచంద్ తండాకు చెందిన బీజేపీ నాయకులు రాజేశ్వర్, నరేశ్, గోవింద్, మల్లేశ్, ప్రవీణ్‌తో పాటు పలువురు యువకులు ఖానాపూర్‌లో అభ్యర్థి జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. జడ్పీటీసీ జానుబాయి, నాయకులు భూక్యా గోవింద్ తపాల్గొన్నారు. గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు సుతారి రమేశ్, కొడగంటి నర్సయ్య, మోహన్ రెడ్డి, బాలాజీ, దేవేందర్, రియాజ్, షారూఖ్‌ఖాన్, సూర్య పాల్గొన్నారు.

**కడెంలో..**


కడెం, నవంబర్ 25 : లక్ష్మీ సాగర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బుర్ర రవిగౌడ్ శనివారం ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్‌నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఉపసర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ముడికె మల్లేశ్‌యాదవ్, భూక్యా రాజేశ్‌నాయక్, వార్డు సభ్యులు కంతి గంగసాగర్, గోదూరి ఆనంద్, నాయకులు రాజారెడ్డి, అశోక్, బాపన్న, రాజన్న పాల్గొన్నారు. కడెంతోపాటు పెద్దూర్, పెద్దబెల్లాల్ ఎస్సీకాలనీ, చిన్న క్యాంపులో నాయకులు ప్రచారం చేశారు. జడ్పీ కో-ఆప్షన్ రఫీక్ హైమద్, సర్పంచ్ అనూష, ఆజాం, నాయకులు లక్ష్మణ్, హైమద్, బోయిని మంగ, నుస్రత్, ఆర్ల రాజేశ్వరి కరుణ, ముబారక్, కే రవి, నల్లగొండ, సపావత్ రవి, గౌసొద్దీన్, కలీం, హసీబ్, జాడి నర్సయ్య, జీల నాగరాజు, వరుణ్, సయ్యద్ షకీల్, వేణు నాయక్, భూక్యా శేఖర్, లావుడ్య గంగన్న, రమేశ్ నాయక్, ఎండీ అష్షు, సయ్యద్ కౌసర్, సన్నీ, రాంకిశోర్, నల్వాల రంజిత్, కోటయ్య, శంకర్, కొంరయ్య పాల్గొన్నారు.



పెంబి : జాన్సన్ నాయక్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు



దస్తురాబాద్ : ర్యాలీగా వెళ్తున్న గ్రామస్తులు, కార్యకర్తలు



మాట్లాడుతున్న జాన్సన్‌నాయక్

## ఆదివాసీలంతా బీఆర్ఎస్‌కే మద్దతు

కడెం, నవంబర్ 25 : ఆదివాసీలకు బీఆర్ఎస్, కేసీఆర్ అండదండలు ఎల్లప్పుడు ఉంటాయని ఎమ్మెల్యే అభ్యర్థి భుక్యా జాన్సన్‌నాయక్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని కొండుకూర్‌లో ఆదివాసీల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని అయా గ్రామాలకు చెందిన ఆదివాసీలంత తరలివచ్చి జాన్సన్‌నాయక్‌కు మద్ధతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఏపీపీఎస్సీ మాజీ మెంబర్ పైడిపల్లి రవీందర్‌రావు, అయా గ్రామాల ఆదివాసీ సర్పంచ్‌లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.